క్లుప్తంగా

రంజాన్‌కు ఏర్పాట్లు చేయాలి



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ లత

జగిత్యాల: రంజాన్ పండగకు ఏర్పాట్లు పూర్తి చేయాలని అడిషనల్ కలెక్టర్ లత అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అధికారులు పారిశుధ్యం, మంచినీటి సరఫరా, విద్యుత్ సరఫరా, లా అండ్ ఆర్డర్, ఈద్గా వద్ద అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అత్యవసర సేవలకు 9666234383 టోల్‌ఫ్రీ నంబరు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సంక్షేమాధికారి చిత్రు, జెడ్పీ సీఈవో గౌతమ్‌రెడ్డి, అదనపు ఎస్పీ భీంరావు పాల్గొన్నారు.

వందశాతం ఉత్తీర్ణత సాధించాలి



ప్రశంసా పత్రాలతో విద్యార్థినులు

జగిత్యాల: విద్యార్థులు ఇంటర్ ద్వితీయ పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ అలియా మక్సూద్ అన్నారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు శుక్రవారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి వందశాతం మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి తిరుపతిరెడ్డి, తిరుపతి, మాదవి, సునీత పాల్గొన్నారు.

ఆరోగ్య పరిరక్షణలో ఐఎంఏ కృషి అభినందనీయం



ప్రశంసా పత్రాలు అందిస్తున్న డీఎస్పీ, ఐఎంఏ సభ్యులు

జగిత్యాల: సమాజంలో పేద వర్గాల ప్రజలకు ఆరోగ్య పరిరక్షణలో ఐఎంఏ కృషి అభినందనీయమని, రక్తదాన శిబిరం ఎంతో గొప్పదని డీఎస్పీ రఘుచందర్ అన్నారు. శుక్రవారం ఐఎంఏ హాల్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ రఘుచందర్ పాల్గొని మాట్లాడారు. జగిత్యాల వైద్యులు సమాజం, పేదప్రజల కోసం రక్తదానం శిబిరం ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమన్నారు. ఐఎంఏ అధ్యక్షుడు హేమంత్ మాట్లాడుతూ ప్రతినెల చివరి వారంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఐఎంఏ కార్యదర్శి ఆకుతోట శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారి సుదీర్‌కుమార్, రేడియాలజిస్ట్ విజయరాంరెడ్డి, రఘుపతిరావు పాల్గొన్నారు.

జిల్లాను ప్రథమస్థానంలో నిలపాలి



మాట్లాడుతున్న నారాయణ

జగిత్యాల: ఇంటర్ పరీక్షల్లో జిల్లాను ప్రథమస్థానంలో నిలపాలని ఇంటర్‌నోడల్ అధికారి నారాయణ అన్నారు. శుక్రవారం డీఈవో కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. పరీక్షల నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని, జిల్లాలో 28 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి కేంద్రం వద్ద మౌలిక వసతులు ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. విద్యార్థులు ఆందోళనకు గురైతే వారికి సలహాలు, సూచనల కోసం 14416 నంబర్‌కు ఫోన్‌చేసి మానసిక వైద్యుల సలహాలు పొందవచ్చని పేర్కొన్నారు. అలాగే కార్యాలయంలో ఏదైనా సమాచారం కోసం 94403 81255 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

కలెక్టర్ ఏవోగా హకీం

జగిత్యాల: కలెక్టరేట్ ఏవోగా షాదాబ్ హకీం నియమితులయయారు. ఇక్కడ పనిచేసిన హన్మంతరావు వ్యక్తిగత పనులపై లీవ్‌పై వెళ్లడంతో హకీంను నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నాగేందర్‌రెడ్డి, కార్యదర్శి అమర్‌నాథ్‌రెడ్డి, నాయకులు మహమూద్, సాహెద్‌బాబు సత్కరించారు.



ఘనంగా గుట్టరాజేశ్వరస్వామి రథోత్సవం

సారంగాపూర్: బీర్‌పూర్ మండలం తుంగూర్‌లో గుట్ట రాజేశ్వరస్వామి రథోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. మహాశివరాత్రి సందర్భంగా ప్రారంభమైన ఉత్సవాలు రథోత్సవంతో ముగిశాయి. స్వామివారి ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం కొండపై నుండి పల్లకిలో కొండ కిందికి తీసుకవచ్చి, గ్రామంలో రథంలో ఆసీనులను చేసి రథోత్సవాన్ని పుర వీధుల్లో ఊరేగించారు.



కనుల పండువగా శివపార్వతుల కల్యాణం

రాయికల్: మండలంలోని అల్లీపూర్‌లో శివపార్వతుల కల్యాణోత్సవం శుక్రవారం రాత్రి కనుల పండువగా నిర్వహించారు. అర్చకులు అంగడిమఠం భువనేశ్వర్ ఆధ్వర్యంలో ఆలయంలోని ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వేద మంత్రోచ్చారణ మధ్య కల్యాణాన్ని జరిపారు. వేలాది మంది భక్తులు కల్యాణం తిలకించి తమ మొక్కులు చెల్లించుకున్నారు.

వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో చండీ హవనం



జగిత్యాలటౌన్: జిల్లా కేంద్రంలోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో చండీయాగం ఘనంగా నిర్వహించారు. అద్వైత శ్రీచక్రపీఠాధిపతి బ్రహ్మశ్రీ శ్రీపాద లక్ష్మీనర్సింహ శాస్త్రి పర్యవేక్షణలో శుక్రవారం వందమంది భక్తులతో ఘనంగా నిర్వహించారు. అనంతరం మాతలు సౌదర్యలహరి పారాయణం చేశారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు టీవీ సత్యం, పట్టణ అధ్యక్షుడు సంకోజి రమణ, జిల్లా మహిళా అధ్యక్షురాలు సంకోజు లక్ష్మి, నిరంజనాచారి పాల్గొన్నారు.



రమణీయం.. రథోత్సవం

రాయికల్: మండలంలోని కొత్తపేట రాజరాజేశ్వర నాగాలయంలో శుక్రవారం రథోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. అర్చకుడు రాజేశ్వరశర్మ ఆధ్వర్యంలో ఉత్సవ మూర్తులకు పూజలు నిర్వహించి ఆలయం చుట్టూ రథాన్ని తిప్పారు. వేలాది మంది భక్తులు రథోత్సవంలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈవో విక్రమ్, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి భోగ శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

పెగడపల్లి రాజన్న హుండీ లెక్కింపు



హుండీ లెక్కిస్తున్న అధికారులు, సిబ్బంది

పెగడపల్లి: పెగడపల్లి స్వయంభూ శ్రీరాజరాజేశ్వర స్వామి హుండీని శుక్రవారం ఆలయ ఆవరణలో లెక్కించారు. శివరాత్రి సందర్భంగా నాలుగు రోజుల పాటు నిర్వహించిన ఉత్సవాల్లో రూ.13.33 లక్షల ఆదాయం సమకూరింది. టెంకాయలు, బెల్లం, లడ్డూ తదితర వాటి ద్వారా ఈ ఆదాయం సమకూరిందని ఆలయ కమిటీ చైర్మన్ ఓరుగల శ్రీనివాస్ తెలిపారు. ప్రధాన కార్యదర్శి రామచంద్రం, మాజీ సర్పంచులు శ్రీనివాస్, తిరుపతిరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా ఎడ్లబండ్ల పోటీలు



ఎడ్లబండ్ల పోటీలు ప్రారంభిస్తున్న నిర్వాహకులు

వెల్గటూర్: మండలంలోని వెంకటాపూర్‌లో మూడు రోజుల పాటు నిర్వహించిన స్వయంభూ శ్రీ కట్టరాజేశ్వస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఎడ్లబండ్ల పోటీలు ఘనంగా నిర్వహించారు. పోటీల్లో గొల్లపల్లి మండలం శకల్ల గ్రామానికి చెందిన దొనకంటి సురేశ్ మొదటి స్థానంలో నిలవగా, జగదేవుపేటకు చెందిన క్యాతం జితేందర్ ఎడ్లు ద్వితీయ స్థానంలో నిలిచాయి. పొన్నారం గ్రామానికి చెందిన పెంచల లక్ష్మణ్‌కు చెందిన ఎడ్లు మూడవ స్థానంలో నిలిచాయి. విజేతలకు దాతలు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అల్లం జగదీష్, మాజీ సర్పంచ్ రాందేని కోటయ్య, అల్లం అనిల్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

జాతీయ సైన్స్ డే వేడుకలు

జగిత్యాల/జగిత్యాలరూరల్/కోరుట్ల/ధర్మపురి/రాయికల్/బుగ్గారం/కథలాపూర్/ఇబ్రహీంపటణం/వెల్గటూర్/మల్లాపూర్: జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా జిల్లా లోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో శుక్రవారం సైన్స్‌డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాలల్లో విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. వివిధ అంశాల్లో విద్యార్థులు పలు రకాల నమూనాలను రూపొందించారు. వీటిని ఆయా పాఠశాలల్లో ప్రదర్శించి వాటి గురించి వివరించారు.విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమాల్లో ప్రిన్సిపాళ్లు, ఎంఈవోలు, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




కోరుట్లలోని బాలుర ఉన్నత పాఠశాల, ధర్మపురి మండలం రాజారంలో విద్యార్థుల ప్రదర్శనలు





జగిత్యాల: ప్రదర్శనను పరిశీలిస్తున్న ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ భూషణరావుపేట జెడ్పీ హైస్కూల్, ఇబ్రహీంపట్నం కేజీబీవీలో విద్యార్థుల ప్రయోగాలు

సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ



సీసీ కెమెరాలు ప్రారంభిస్తున్న సీఐ

ధర్మపురి: ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని ధర్మపురి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాం నర్సింహరెడ్డి అన్నారు. ధర్మపురిలోని జామామసీద్‌లో మసీద్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీకెమెరాలను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ .. సమాజంలో నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు దోహద పడుతాయని అన్నారు. దేవాలయాలు, చర్చీలు, మసీదుల్లో సీసీ కెమరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలోఎస్సై ఉదయ్‌కుమార్, నాయకుడు అజ్మత్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

బుగ్గారం(గొల్లపల్లి): నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు ధర్మపురి సీఐ రాంనర్సింహారెడ్డి అన్నారు. గొల్లపల్లి మండలంలోని చిలవ్కోడూరు గ్రామంలో గల రామలింగేశ్వరాలయంలో ఏర్పాటు చేసిన నాలుగు సీసీ కెమెరాలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ దాసరి తిరుపతి, ఎస్సై చిర్ర సతీశ్, ఆలయ కమిటీ సభ్యులు,స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థులను ప్రోత్సహించాలి

మెట్‌పల్లి: విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదిగేలా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రోత్సహించాలని ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ పేర్కొన్నారు. పట్టణంలోని పలు పాఠశాలల్లో జరిగిన జాతీయ సైన్స్ డే వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతీ విద్యార్థిలో సృజనాత్మకత ఉంటుందని, దానిని గుర్తించి అందులో వారు నైపుణ్యం సాధించేలా చొరవ తీసుకోవాలన్నారు. చదువుతో పాటు సాంకేతికంగా రాణిస్తేనే భవిష్యత్తు ఉంటుందన్నారు. అంతకు ముందు విద్యార్థులు తయారు చేసిన సైన్స్ నమూనాలను పరిశీలించి వాటి గురించి తెలుసుకున్నారు. కార్యక్రమాల్లో భృగు మహార్షి, ఇల్లెందుల శ్రీనివాస్ తదితరులున్నారు.

శనీశ్వర ఆలయంలో పూజలు

మెట్‌పల్లిరూరల్: మెట్‌పల్లి మండలం జగ్గాసాగర్-రామలచ్చక్కపేట లోని శనీశ్వర ఆలయ ఉత్సవాలు శుక్రవారం జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ పాల్గొని పూజలు నిర్వహించారు. భక్తులకు నిర్వాహకులు అన్నదానం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సాయిరెడ్డి,నాయకులు జగన్,నర్సింహులు, వెంకటేశ్, జగన్,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

కొమిరెడ్డి కరం కు ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వాలి

మల్లాపూర్: మాజీ ఎమ్మెల్యేలు కొమిరెడ్డి రామ్‌లు, జ్యోతక్క వారసుడు కొమొరెడ్డి కరంచంద్‌కు ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ బీసీసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిని హన్మాండ్లు అన్నారు. శుక్రవారం మల్లాపూర్‌లో మాట్లాడారు. కొమొరెడ్డి రామ్‌లు-జ్యోతక్క దంపతులు తమ రాజకీయ జీవితాన్ని కాంగ్రెస్ పార్టీ బలోపేతానికే అంకితం చేశారన్నారు. పార్టీ కష్టకాలంలో నాయకులు, కార్యకర్తలను కాపాడుకుంటూనే వారికి అండగా నిలిచి, ప్రజాసమస్యలపై పోరాటం చేశారని తెలిపారు. వారి సేవలను రాష్ట్ర ప్రభుత్వం, పీసీసీ నాయకత్వం గుర్తించి వారి తనయుడికి ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డికి, పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌కు విజ్ఞప్తి చేశారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

జగిత్యాల/జగిత్యాలటౌన్: కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసీ నాయకులు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో బిల్డింగ్ అండ్ కన్సల్టింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చలో ఢిల్లీ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ సభ్యులు కిరణ్, రాంబాబు, హన్మంతు, రాజన్న, మల్లేశం, ప్రవీణ్, మల్లారెడ్డి, సతీశ్‌రావు, ప్రశాంత్, తేజ, రంజిత్ పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్ హెల్ప్‌డెస్క్‌ను సద్వినియోగం చేసుకోవాలి

రాయికల్: రాయికల్ బల్దియాలో ఎల్ఆర్ఎస్‌కు సంబంధించిన సమాచారం, సందేహాల నివృత్తి కోసం మున్సిపల్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ నంబరు 94934 71494 సంప్రదించాలని మున్సిపల్ కమిషనర్ మనోహర్‌గౌడ్ తెలిపారు.

కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు ప్రారంభం

జగిత్యాలఅగ్రికల్చర్: జిల్లాలో ఓవర్‌లోడ్ ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ల స్థానంలో అధిక లోడ్‌తో ఏర్పాటు చేసిన అదనపు ట్రాన్స్‌ఫార్మర్లను శుక్రవారం విద్యుత్ శాఖ అధికారులు ప్రారంభించారు. కోరుట్ల రూరల్ సెక్షన్ పరిధిలో కల్లూర్, ఐలాపూర్, మాదాపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన 63 కేవీఏ తో పాటు 100 కేవీఏల ట్రాన్స్‌ఫార్మర్లను ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఈ శ్రీనివాస్, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎల్‌వోసీ మంజూరు

కథలాపూర్: మండలంలోని గంభీర్‌పూర్ గ్రామానికి చెందిన మల్లికార్జున్ అనే వ్యక్తికి అత్యవసర వైద్యం కోసం ఎల్‌వోసీ రూ. 1 లక్ష ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మంజూరు చేయించినట్లు కాంగ్రెస్ నాయకుడు జవ్వాజి చౌదరి శుక్రవారం తెలిపారు. బాధిత కుటుంబసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

కంటి వైద్య శిబిరం

మల్లాపూర్ : లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మార్చి 3 న నిర్వహించే కంటి వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని లయన్స్‌క్లబ్ మాజీ చైర్మన్ శివ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మల్లాపూర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో కంటి వైద్యశిబిరం కరపత్రాలను కనుక సంజీవ్, రుద్ర రాంప్రసాద్‌లతో కలిసి ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ కార్యదర్శి సుతారి రాజేందర్, కోశాధికారి మార్గం రాజేశ్వర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సూతిపెల్లి రాజం, గంగాధర్ పాల్గొన్నారు.

ఈత చెట్ల దగ్ధంపై ఫిర్యాదు

మెట్‌పల్లిరూరల్: మెట్‌పల్లి మండలం బండలింగాపూర్ గండి హనుమాన్ ఆలయ సమీపంలో ఈత చెట్లు దగ్ధమైన ఘటనపై విచారణ జరపాలని గీత పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు కోరారు. నాలుగు రోజుల క్రితం ఈత చెట్ల దగ్ధమైన విషయంపై గౌడ కులస్తులు మెట్‌పల్లి ఎక్సైజ్ కార్యాలయంలో శుక్రవారం ఫిర్యాదు చేశారు. అగ్నిప్రమాదం ప్రమాదవశాత్తు జరిగిందా..?,కుట్రనా.? అనే కోణంలో విచారణ జరపాలని కోరారు. కార్యక్రమంలో భూమేశ్,కిషన్,గంగనర్సయ్య, నాగార్జున,రమేశ్,చందు,బాలకిషన్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా టైలర్స్ డే

ధర్మపురి: టైలర్స్ డే సందర్భంగా ధర్మపురి పట్టణంలో స్థానిక మేరుసంఘంలో వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా టైలరింగ్ వృత్తిలో రాణించిన సీనియర్ నిపుణులను ఘనంగా సత్కరించారు.అనంతరం పలువురు మేరు సంఘ నాయకులు మాట్లాడుతూ దర్జీ వృత్తి ఎంతో గొప్పదన్నారు. కార్యక్రమంలో కొత్తకొండ నర్సయ్య, కొత్తకొండ రాజు, రాపర్తి కిరణ్,రామగిరి నరేశ్, రాపర్తి మహేందర్,తదితరులు పాల్గొన్నారు.

మల్యాల: మండల కేంద్రంలో టైలర్ డే దినోత్సవాన్ని శుక్రవారం టైలర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. టైలర్లను రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో టైలర్స్ బాలే సంజీవ్, రామగిరి మురళి మాడిశెట్టి నాగేశ్, కొక్కుల అశోక్, దుంపటి నరేశ్, తదితరులు పాల్గొన్నారు.



కథలాపూర్: మండల పరిషత్ కార్యాలయం భవనాన్ని 2016 సంవత్సరంలో నిర్మించారు. మొదటి అంతస్తులో గదులు నిర్మించకుండానే వదిలేశారు. దీంతో మండల పరిషత్ కార్యాలయంలో సమావేశాలు నిర్వహించడం, కొన్ని శాఖల అధికారులకు ప్రత్యేకంగా గదులు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపి మండల పరిషత్ కార్యాలయం భవనం నిర్మాణాన్ని పూర్తి చేయించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి: జగదీశ్వర్
పంచాయతీ రాజ్ ఏఈ కథలాపూర్, సెల్ నంబర్: 9100853882

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9705346639, 9440061630, 9705346643

ఎరువుల షాపుల్లో తనిఖీ

వెల్గటూర్ : ఎరువుల విక్రయాల్లో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఏవో సాయికిరణ్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఫెర్టిలైజర్ షాపులను తనిఖీ చేశారు. సేల్స్ రిజిస్టర్లు, స్టాక్ రిజిస్టర్లు, ఈ పాస్ మిషన్లను, గోదాంలో ఎరువుల బస్తాల నిలువలను పరిశీలించారు. యూరియా కృత్రిమ కొరత సృష్టించినా, నిబంధనలకు విరుద్ధంగా ఎరువులు విక్రయించినా కఠిన చ ర్యలు తీసుకుంటామని డీలర్లను హెచ్చరించారు.

రామారావు పల్లె మాజీ సర్పంచ్ పై దాడి

రాయికల్: మండలం రామారావుపల్లె మాజీ సర్పంచ్ బీర మల్లయ్యపై శుక్రవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు దాడి చేశారు. మల్లయ్య ద్విచక్ర వాహనంపై రాయికల్ నుంచి స్వగ్రామానికి వెళ్తుండగా ఇటిక్యాల శివారులో గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేశారు. ఈ దాడిలో మల్లయ్య చేతికి తీవ్ర గాయాలయ్యాయి. పాత కక్షలతో తనపై సమీప బంధువులే దాడి చేశారని మల్లయ్య ఫిర్యాదు చేసినట్లు ఎస్సై సుధీర్ రావు తెలిపారు.

పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడిగా నారాయణరెడ్డి

మల్లాపూర్: పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షుడిగా నోముల నారాయణరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం సభ్యులు తెలిపారు. శుక్రవారం మల్లాపూర్‌లో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా గౌరుమంతుల మురళి, ఉపాధ్యక్షుడిగా అబ్దుల్ మోబిన్, ప్రధాన కార్యదర్శిగా ఈర రంజిత్, కోశాధికారిగా బాలచందర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. సమావేశంలో కార్యదర్శులు వంశీ, శ్రీనివాస్, నరేష్, శ్రీధర్, సాయికృష్ణ, సురేష్, ప్రవీణ్, వినోద్, వసంత్, పాల్గొన్నారు.

పద్మశాలీ సేవా సంఘం అధ్యక్షుడిగా సతీశ్

రాయికల్: మండలంలోని భూపతిపూర్ పద్మశాలీ సేవా సంఘంను శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కట్కం సతీశ్, ఉపాధ్యక్షులుగా మామిడాల వెంకటాద్రి, జక్కుల సాగర్, ప్రధాన కార్యదర్శిగా వాసాల రమేశ్, కోశాధికారిగా బోగ సత్తయ్య, సంయుక్త కార్యదర్శిగా వాసాల మహేశ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఘనంగా ఉర్సు ఉత్సవాలు



ఉర్సు ఉత్సవాల్లో భక్తులు

మల్లాపూర్: మండల కేంద్రంలో ప్రధాన కూడలి వద్ద ఉర్సు ఉత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో పాల్గొనడానికి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల నుంచి తరలి వచ్చిన భక్తులతో సందడి నెలకొంది. కాగా గత నెల 24 నుంచి 28 వరకు జరిగిన శ్రీ కనకసోమేశ్వర స్వామి జాతర మహోత్సవాలను విజయవంతం పూర్తిచేసేందుకు సహకరించిన ప్రజాప్రతినిధులు, పోలీస్, విద్యుత్, గ్రామపంచాయతీ అధికారులు, సిబ్బంది, అందరికీ ఆలయ కమిటీ చైర్మన్ సంగ గంగరాజం కృతజ్ఞతలు తెలిపారు.